ఆంధ్రజ్యోతి

విశాఖ సిటీ । బుధవారం 18 జనవరి 2017

# ప్రతిభ, కృషితో లక్ష్యసాధన: ఇన్ఫో ఎడ్జ్ సీఈవో



ఆంధ్రవిశ్వవిద్యాలయం: విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలంటే ప్రతిభతో పాటు కృషి కూడా అవసరమని ఇన్ఫో ఎడ్జ్ (ఇండియా) లిమిటెడ్ సీఈవో హితేష్ ఒబెరాయ్ అన్నారు. ఏయూ ప్రాంగణంలోని ఐఐఎం విశాఖపట్నం మూడో వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. భారతదేశంలో ఉన్న బిలియన్ డాలర్ కంపెనీలు అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా ఐఐఎం విద్యార్థులను తీర్చిదిద్దుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐఐఎం డైరెక్టర్ ఇన్‌చార్జి ఆచార్య ఆర్.శ్రీనివాసన్, నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎల్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.